

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న చైర్‌పర్సన్, ఆర్పీలు

## వేతనోత్సాహం

- వేతనాల పెంపుపై ఆర్పీల సంబురాలు
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 30: వేతనాల పెంపును హర్షిస్తూ ఆర్పీలు శనివారం జిల్లా కేంద్రంలో సంబురాలు జరుపుకొన్నారు. స్థానిక గాంధీ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీకి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్‌తో కలిసి మున్సిపల్ పరిధిలోని ఆర్పీలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలుగా ఉన్నవారి శ్రమను గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుతం రూ.4వేలు ఉన్న వేతనానికి అదనంగా రూ.2వేలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఆర్పీలు మరింత బాధ్యతలో పనిచేయాలని ఆకాంక్షించారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా కార్మిక సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఇక్కడ ఆర్పీ యూనియన్ పట్టణాధ్యక్షురాలు మంచాల లలిత, గడ్డం లక్ష్మి, మానస, లత, విజయ, తదితరులు ఉన్నారు.

## విలీన గ్రామాలకే తొలి ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న విలీన గ్రామాల కౌన్సిలర్లు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 30: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో విలీన గ్రామాల అభివృద్ధికే పాలకవర్గం తొలి ప్రాధాన్యత కల్పిస్తున్నదని కౌన్సిలర్లు పోచవేని సత్య, రాజిరెడ్డి, లింగంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి కేటీఆర్ మున్సిపల్ అభివృద్ధితోపాటు విలీన గ్రామాల్లో వార్డుల అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు, వైకుంఠధామలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు. చైర్‌పర్సన్ జిందం కళ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అభివృద్ధిని ఓర్వలేకే బీజేపీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు విమర్శలు చేస్తున్నాడని ఆరోపించారు. అభివృద్ధిని స్వాగతించాల్సిందిపోయి.. విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విలీన గ్రామాల పరిధిలోని వార్డుల అభివృద్ధికి అత్యధికంగా రూ.16కోట్లు మంజూరు చేశారన్నారు. కౌన్సిలర్ నాగరాజుకు చెందిన 10వ వార్డుకు అన్ని వార్డులతో పోలిస్తే అధికంగా నిధులు కేటాయించారన్నారు. అయినప్పటికీ భిక్షాటన పేరుతో డ్రామాలు చేయడం సరికాదన్నారు. బీజేపీ కౌన్సిలర్‌గా ఉన్న నాగరాజు ఎంపీ నిధులు ఎన్ని తీసుకువచ్చిండో చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి ఆరోపణలు చేస్తే సహించేదిలేదని స్పష్టం చేశారు. సమావేశంలో కౌన్సిలర్లు బుర్ర లక్ష్మి, కల్లూరి లత, రెడ్డినాయక్, నాయకుడు పోచవేని ఎల్లయ్య, కల్లూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం



కోరుట్లపేటలో యూత్ వింగ్ నేతలతో సమావేశమైన మండల నాయకులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 30: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బీఆర్ఎస్ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు ఎడ్ల లక్ష్మణ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు కోరుట్లపేట, గొల్లపల్లి, బొప్పాపూర్ గ్రామాల్లో యువకులతో ఆయన సమావేశమై, మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ యువనాయకులదేనన్నారు. ఇక్కడ యూత్ కార్యదర్శి గడ్డం వెంకటేశ్, నాయకులు అంబటి విజయ్, కొత్త అరుణ్, మహేశ్, తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

- అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి వలసలు
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్
- వల్లంపట్లలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 30: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. శనివారం ఆయన వల్లంపట్లలో ₹3కోట్లతో సీసీ రోడ్లు, స్కూల్ అదనపు తరగతి గదులు, మహిళా సంఘాల భవనాల పనులు ప్రారంభిచగా, ఎల్లమ్మ ఆలయానికి భూమిపూజ, రెడ్డి సంఘ భవనానికి నిధులు మంజూరు చేసి, మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయన్నారు. పల్లె ప్రగతితో గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని చెప్పారు. మోసపూరిత హామీలతో వస్తున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించి, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీకి చెందిన దాదాపు 200మంది బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తర్వాత మాజీ ఉప సర్పంచ్ కర్ల రవిని పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ గొడుగు తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంబ్ర చందన్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ, సర్పంచులు కేతిరెడ్డి అనసూయ, సిద్ధం శ్రీనివాస్, కట్ట వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు నాయిని స్రవంతి. ఒగ్గు నర్సయ్య, గొట్టిపర్తి పరశురాం, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు సాదుల్, నాయకులు కేవీఎన్ రెడ్డి, రమేశ్, మ్యాకల శ్రీనివాస్, సత్యం చారి, బర్ల రమేశ్, బాబు, రాజు, మల్లారెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ

## పట్టణాభివృద్ధే ప్రథమ ధ్యేయం

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 30: సిరిసిల్ల పట్టణాభివృద్ధే ప్రథమ ధ్యేయంగా మున్సిపల్ పాలకవర్గం మంత్రి కేటీఆర్ సహకారంతో పని చేస్తున్నదని చైర్‌పర్సన్ జిందం కళ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం అనంతరం చైర్‌పర్సన్ వివరాలు వెల్లడించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా 13అంశాలతో రూపొందించిన అజెండాకు పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపిందన్నారు. రాబోయే రోజుల్లో సిరిసిల్ల పట్టణాన్ని సుందరీకరణలో భాగంగా తెలంగాణకే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ కమిషనర్ మహ్మద్ అయాజ్, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దాచారంలో సివిల్ రైట్స్‌డే

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 30: దాచారంలో శనివారం సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కమిటీ సభ్యుడు పసుల బాలరాజు పేర్కొన్నారు. ఇక్కడ సర్పంచ్ పున్నం పరశురాం, ఎంపీటీసీ తీగల బర్ల తిరుపతి, సూపరింటెండెంట్ వినోద్ కుమార్, తదితరులు ఉన్నారు.

# రైతులకు అండగా సహకార సంఘాలు



కర్షక మిత్ర చెక్కులు అందుకున్న రైతులతో చైర్మన్ బాపురావు, పాలకవర్గ సభ్యులు

- పోతుగల్ పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు
- 22మంది రైతులకు 'కర్షక మిత్ర' రుణాల చెక్కుల పంపిణీ

ముస్తాబాద్, సెప్టెంబర్ 30: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని పోతుగల్ చైర్మన్ తన్నీరు బాపురావు పేర్కొన్నారు. కల్వకుంట్ల వెంకటమ్మ-రాఘవరావు జ్ఞాపకార్థం మోహినికుంటలో మంత్రి కేటీఆర్ సొంత ఖర్చులతో నిర్మించిన ఫంక్షన్‌హాల్‌లో పోతుగల్ సహకార సంఘ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాపురావు మాట్లాడుతూ, 2013లో తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు నష్టాల్లో ఉన్న సంఘాన్ని నాటి జిల్లా చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, భానుప్రసాద్ సహకారంతో ప్రస్తుతం లాభాలోకలి తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతం రూ.2కోట్ల టర్నవర్ నుంచి రూ.26కోట్లకి చేరి టాప్10 సంఘాల్లో పోతుగల్ నిలువడం ఆనందంగా ఉందన్నారు. పాలకవర్గ సహకారంతో రైతులకు అన్నిరకాల రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఫెర్టిఫైడ్ ఇండస్ట్రీకి మంత్రి కేటీఆర్ భూమిపూజ చేస్తారన్నారు. మార్చి 31లోగా తీసుకున్న అప్పు, నిల్వలు ఉన్నవారికి 10శాతం ఇన్‌సెంట్ ఇవ్వడానికి పాలకవర్గం నిర్ణయించిందన్నారు. పురుగుల మందు పిచికారీ చేసేందుకు డోన్ యంత్రం అందుబాటులో ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం 22మంది రైతులకు కర్షక మిత్ర పథకం ద్వారా రూ.1.18కోట్ల రుణాల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాపురావు సేవలను మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ బండ నర్సయ్య, ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచ్ కల్వకుంట్ల వనజ, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు కొనియాడారు. సమావేశంలో సిగింల్‌విండో వైస్‌చైర్మన్ మేర్గు రాజేశంగౌడ్, పాలకవర్గ సభ్యులు కట్ట బాపురావు, సతీశ్‌చందర్‌రావు, గంభీరావుపేట బాలమల్లు, గన్నె నర్సింహులు, గన్నె మల్లమ్మ, కార్తీక్, బైరి బాలవ్వ, మాధవరావు, సీఈవో కృష్ణ, మేనేజర్ రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## టైలరింగ్, కర్టెన్ తయారీపై శిక్షణ

కలెక్టరేట్, సెప్టెంబర్ 30: నిరుద్యోగ మహిళా అభ్యర్థులకు కర్టెన్ తయారీ, కుట్టు మిషన్‌పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్విన్ జిల్లా కోఆర్డినేటర్ అమినా శనివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. కార్మిక శాఖ, సెట్‌విన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునే మహిళలు జిల్లాలో కనీసం ఎనిమిది నెలల ముందు జారీ చేసిన లేబర్‌కార్డు కలిగి ఉండాలన్నారు. కనీసం 5వ తరగతి చదివి ఉండి, 18-45 ఏండ్ల వయసు ఉన్న నిరుద్యోగ మహిళలు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న మహిళలు అక్టోబర్ 7లోగా కలెక్టరేట్‌లోని రెండో అంతస్తులో ఉన్న జిల్లా కార్మికశాఖ కార్యాలయంలో (527) దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ జీల కిషన్ యాదవ్

## రైతులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

- పెద్దూరు సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 30: రైతులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని పెద్దూరు సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నట్లు చెప్పారు. రైతుల సహకారంతో సంఘ ప్రగతి పథంలో పయనిస్తున్నదన్నారు. ఇక్కడ వైస్ చైర్మన్ బెజ్జారపు నారాయణగౌడ్, డైరెక్టర్లు ఎరవెల్లి వెంకటరమణరావు, భూక్యా కిషన్ నాయక్, తాళ్లపల్లి భాస్కర్‌గౌడ్, ల్యాగల భాగయ్య, ఆదిపెల్లి లక్ష్మీనారాయణ, మూషికం లీల, సత్తయ్య, ఏఎంసీ డైరెక్టర్ షేక్‌అలీ, మాజీ సర్పంచ్ ర్యాకం రమేశ్, మాజీ చైర్మన్ ఉలిచె తిరుపతి, నాయకులు గంద్ర రమేశ్‌రావు, జెట్టి తిరుపతి, విడుగురాళ్ల బాలరాజుగౌడ్, జెట్టి దేవయ్య ఉన్నారు.

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మద్దికుంటలో ఎంపీపీ, జడ్పీటీసీని సన్మానిస్తున్న మండప నిర్వాహకులు

ముస్తాబాద్, సెప్టెంబర్ 30: అన్నివర్గాల ప్రజలు పండుగలను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య సూచించారు. శనివారం మద్దికుంటలో నిర్వహించిన గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు వారు హాజరై, మాట్లాడారు. పల్లెల్లో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. పండగలను ఘనంగా జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బందులు కలుకుండా చూడాలన్నారు. యువత ముందుచూపు ఆలోచనలతో పండగలను ప్రశాంతంగా చేసుకోవాని పిలుపునిచ్చారు. మద్దికుంటలో ఎంపీపీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని నిమజ్జన కార్యక్రమంలో కొద్దిసేపు గడిపారు. ఇక్కడ స్థానిక నాయకులు, యువత పాల్గొన్నారు.